


# మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 30 మార్చి 2026

4 పేజీలు





## ఘనంగా 44వ తెలుగుదేశం పార్టీ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తిరుపతి పార్లమెంట్ టీడీపీ



తిరుపతి తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలుటిడిపి సీనియర్ నాయకులు జి నరసింహ యాదవ్ ని ఘణంగా సన్మానించిన పార్టీ నాయకులు తిరుపతి మార్చి 29 మనం న్యూస్: తిరుపతి తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో 44వ ఆవిర్భావ దినోత్సవం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పనబాక లక్ష్మి,డాలర్స్ దివాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం సేవలం దించిన రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ ని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ.....తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడికి గుర్తింపు ఇస్తారన్నారు పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని ఆయన తెలిపారు తాను 1982 నుంచి పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీ రామారావు అభిమాన సంఘం నాయకుడిగా ఉంటూ కార్యకర్తగా నాయకుడుగా అనేక సేవలు అందించానని అన్నారు అందుకు గుర్తింపుగానే తనని ఈరోజు పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు ఆవిర్భావ దినోత్సవకార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు సమర్పించారు.పార్టీ స్థాపన వెనుక ఉన్న లక్ష్యాలు, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా జరుపుకు న్నారు. తిరుపతి నియోజకవర్గంలో అన్న నందమూరి తారక రామారావు చేసిన అభివృద్ధి పనులు గురించి గుర్తు చేశారు అదేవిధంగా మహిళలకు పద్మావతి మహిళా యూనివర్సిటీ, పేదల ఆరోగ్య రక్షణ స్విమ్స్ హాస్పిటల్ ను ప్రజల కోసం ఏర్పాటు చేశారు ఇలా అనేక కార్యక్రమా లను తిరుపతిలో అభివృద్ధి చేసి ఘనత అన్న నందమూరి తారక రామారావు, చంద్రబాబు నాయుడు మాత్రమే దక్కుతాయని తెలియజేశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో గుంటూరు టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల దృశ్యాలను తిరుపతి పార్లమెంట్ టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీక్షించారు. పార్టీ అధినేత శ్రీ చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తామంతా ఐక్యంగా పనిచేద్దామంటూ తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా నినదించారు. టిడిపి ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా తామంతా నడుచుకోవాలని ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ,శాప్ చైర్మన్ రవి నాయుడు, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ,రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సూర సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బుల్లెట్ రమణ, కోడూరు బాలసుబ్రమణ్యం, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ సి. ముని కృష్ణ, పుష్పావతి, బిజీకే కృష్ణ యాదవ్, టిడిపి నాయకులు ప్రణీత్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, పార్లమెంట్ సభ్యులు యశ్వంత్ రెడ్డి,చెంగయ్య, సురేందర్ నాయుడు,ఆర్. ముని రామయ్య,జెడబ్ల్యూ విజయ్ కుమార్, రేవతి, అన్నా అనిత కార్యకర్తలు పాల్గొన్నారు.




## శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో వైభవంగా శ్రీరామపట్టాభిషేకం

తిరుపతి, మార్చి 29,మనం న్యూస్:తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆదివారం రాత్రి శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరిగింది.ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ఉత్సవమూర్తులను ఊంజల్ మండపానికి వేంచేపు చేశారు. అనంతరం నరసింహతీర్థం నుండి తెచ్చిన తీర్థంతో శ్రీకోదండరామునికి అభిషేకం చేశారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు యాగశాలలో అగ్నిప్రతిష్ట, చతుర్దశ కలశస్నపన తిరుమంజనం నిర్వహించారు.రాత్రి 7 గంటల నుండి శ్రీరామపట్టాభి షేకం వైభవంగా జరిగింది. రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు బంగారు తిరుచ్చిపై శ్రీ సీతారామలక్ష్మణులు, ప్రత్యేక తిరుచ్చిపై శ్రీఆంజనేయస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## టీటీడీకి రూ.కోటి విరాళం

తిరుమల, మార్చి 29,మనం న్యూస్:బెంగుళూరుకు చెందిన బిల్వ ఇన్ఫ్రా సంస్థ ఆదివారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించింది.ఈ మేరకు ఆ సంస్థ ఎండీ ప్రవీణ్ ఎస్.నాయర్ తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణ కు విరాళం డీడీని అందజేశారు.

## సంగరాజు భాస్కర్ రాజుకు 'భాషా శాస్త్రవేత్త' పురస్కారం




తిరుపతి,మార్చి 30,మనం న్యూస్:ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి ఒక్క గురువుకు మాత్రమే ఉందని, లక్షలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ప్రతి ఉపాధ్యాయుడు ఒక స్ఫూర్తిప్రదాత అని మేక్ మై బేబీస్ జీనియస్ స్కూల్ చైర్మన్ సంగరాజు భాస్కర్ రాజు పేర్కొన్నారు. భాషా రంగంలో ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తించి, నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆయనకు ప్రతిష్టాత్మకమైన "భాషా శాస్త్రవేత్త" పురస్కారాన్ని తిరుపతి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి , ZP Dy.CEO, జి. వెంకట నారాయణ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి ఖాదీ కాలనీలోని పాఠశాల ప్రాంగణంలో భాస్కర్ రాజుకు ఘనంగా అభినందన సభ నిర్వహించి, సత్కరించారు.ఈ సందర్భంగా భాస్కర్ రాజు మాట్లాడుతూ.. ఒక విద్యార్థి రెండు చేతులతో రాసేలా, కేవలం 23 రోజుల్లోనే 130 మంది విద్యార్థులు మూడు భాషలను రెండు చేతులతో రాసే ప్రావీణ్యం సంపాదించేలా తీర్చిదిద్దినందుకు గాను, ఒకేసారి ఏడు ప్రపంచ రికార్డులు అందుకోవడం అపారమైన ఆనందాన్ని ఇస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ద డంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఈ గుర్తింపు తన విద్యా సేవలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అపుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు ఎన్. విశ్వనాథ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకట రమణా రెడ్డి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేంద్ర గౌడ్, ఇంటర్నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి వెంకటాచారి చింతపట్ల, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ రవికుమార్, విశ్వం వరల్డ్ రికార్డ్ కోఆర్డినేటర్ సయ్యద్ బాజీ, గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్ కోఆర్డినేటర్ వాంజా మాలతీ నాయుడు, జై ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ కోనార్క్ వెంకట్ కుమార్, మరియు డైమండ్ వరల్డ్ రికార్డ్ ఏపీ కోఆర్డినేటర్ పద్దు వెంకట్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యావేత్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో ఘనంగా టీడీపీ ఆవిర్భవ దినోత్సవం.

- సీనియర్ నేతలను సన్మానించిన ఎమ్మెల్యే బొజ్జల.

శ్రీకాళహస్తి, మార్చి 29,మనం న్యూస్. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వందలాది మంది టీడీపీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.పార్టీకోసం అధినుంచి శ్రమించిన టీడీపీ సీనియర్ నేతలను ఈ సందర్బంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సన్మానించి వారికి అభినందనలు తెలిపారు.ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం విజయవాడ కేంద్ర కార్యాలయం నుండి జరిగిన జూమ్ సమావేశం ద్వారా సీఎం నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తలదే




- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- నగరంలో ఘనంగా తెదేపా ఆవిర్భావ ఉత్సవాలు

(చిత్తూరు,మార్చ్29,మనం న్యూస్) : కుటుంబం కన్నా ఎక్కువగా తెలుగుదేశం పార్టీని ప్రేమించే కార్యకర్తలు ఉండడం పార్టీ, నాయకులు చేసుకున్న అదృష్టమని, తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కార్యకర్తల దేనని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని చిత్తూరులో ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. నగరంలో కొంగారెడ్డిపల్లిలో 45 అడుగుల భారీ తెదేపా జెండాను ఎగరవేసి ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం, డీసీసీ బ్యాంక్, నగరపాలక కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కాజూరు వద్ద తెదేపా భారీ జెండాను ఎగరవేశారు. అంతకుముందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ కార్యక్రమంలో తెదేపా నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలిచిపో తారన్నారు. తెలుగుదేశం పార్టీలో అన్ని కులాలు, మతాల వారికి సమ ప్రాధాన్యత ఉందని, పార్టీ కోసం పనిచేసే వారికి ఉన్నత స్థాయి పదవులు వచ్చాయన్నారు. పార్టీ నుంచి వెళ్ళిన వారు పక్క రాష్ట్రాల్లో ముఖ్యమంత్రుల స్థాయికి ఎదిగారన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం ఎంతోమంది ప్రాణాలు త్యాగాలు చేశారని, పార్టీని ప్రేమించే కార్యకర్తలు ఉండడం, వారిని ప్రేమించే నాయకత్వం ఉండడం పార్టీ గొప్పదనం అన్నారు. పార్టీ కష్ట కాలంలో యువ నేత నారా లోకేష్ యువగళం ద్వారా అధికారంలోకి తెచ్చారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ సారథ్యంలో పార్టీ ముందుకు సాగుతుందన్నారు. సీనియర్ల నుంచి నేర్చుకుంటూ జూనియర్లు తెలుగుదేశం పార్టీని మరో 40-50 సంవత్సరాలు ముందుకు తీసుకెళ్లాలన్నారు. అందుకే యువతకు అవకాశాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీనియర్ తెదేపా కార్యకర్తలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, చంద్ర ప్రకాష్, సురేంద్ర కుమార్, మోహన్ రాజ్, కాజూరు బాలాజీ, తెదేపా నగర, నియోజకవర్గ, మహిళ కమిటీల సభ్యులు, క్లస్టర్, డివిజన్, బూత్ ఇన్చార్జులు, భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన తమిళనాడు మాజీ సీఎం పన్నీరు సెల్వం

శ్రీకాళహస్తి, మార్చి29,మనం న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని ఆదివారం పన్నీర్ సెల్వం, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి విచ్చేసియున్నారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనస భ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి బి.కె. వెంకటేశులు ఆయనను సాదరంగా ఆహ్వానించి రాహు-కేతు పూజలు, అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు గోపీనాథ్, డీఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తిలో మూడు రోజుల పాటు ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు



శ్రీకాళహస్తి,మార్చి29,మనంన్యూస్:శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని అనుబంధ ఆలయమైన శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో వార్షిక జాతర ఉత్సవాలు ఏప్రిల్ 7 నుండి 9 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో మొదటి రోజు అంబలి నైవేద్యం, గెరిగ పూజ, మైలు ముగ్గు, గంగ పెట్టె ఊరేగింపు వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. రెండవ రోజు పోతురాజు ముగ్గు, అన్నదాన కార్యక్రమం, రేణుకాదేవి ముగ్గు మరియు మహా కుంభం నైవేద్యం నిర్వహించనున్నారు.మూడవ రోజు ముత్యాలమ్మ ముగ్గు, గంగ పెట్టె ఊరేగింపు మరియు అమ్మవారి ఉత్సవంతో జాతర ముగియనుంది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోరారు.

## సోమలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సోమల మార్చి 29 మనం న్యూస్: సోమల బస్టాండ్ కూడలి లో తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్య శ్రీనారా చంద్రబాబు నాయుడు మరియు పార్టీ ఆదేశాల మేరకు పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి సూచనలతో బస్టాండ్ నందు నాయకులు, కార్యకర్తల నడుమ తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేశారు. కార్యక్రమం వేడుకలలో భాగంగా మండల నలుమూలల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు పార్టీ జెండా ఆవిష్కరించి బారీ కేక్ కట్ చేసిసంబరాలు చేసుకున్నారు. సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతి పెంచడానికి ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాలి అర్పించారు. మహా నీయుడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం చంద్రన్నతో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్ తెలుగు యువత అధ్యక్షుడు మహేంద్ర బాబు వందలాదిగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సత్యమ్మ తల్లి ఆలయఅభివృద్ధికీ భక్తులుసౌకర్యంకు అధిక ప్రాధాన్యత.

- పులి సత్యానారాయణ రెడ్డి



పీలేరు మార్చి 29మనం న్యూస్: శ్రీ సత్యమ్మ తల్లి ఆలయం లో కమిటీ సభ్యులసమావేశం ఆదివారం ఉదయం అధ్యక్షులు పులి సత్యనా రాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశం లోనిత్య గోత్రనామార్చనకు విశేష స్పందనరావడంతో సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అర్చకులు జీతాలు పెంచిపండగవేళలో సమయం కేటాయించాలని సిబ్బందిఆలయసమయాలలోఖచ్చితంగా ఉండాలని.ఆలయకమిటీ సభ్యులు ప్రతి నెల సమావేశం నిర్వహించాలని రాజ గోపురంఆలయ అభివృద్ధి గురించి చర్చించారు.అమ్మవారి ఆలయంలో జరిగే పండగలో ఆలయం తరుపున ప్రసాదం వితరణ.చురుగా లేని కమిటీ సభ్యులును మార్పు గురించి చర్చించారు. ఈ సమావేశంలో కార్యదర్శి చక్రపాణి, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, అమరనాథ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,గ్రామ భక్తులు జయరామి రెడ్డి,గంగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి బాబూరెడ్డి పూజార్లు ఉత్తన్న, కృష్ణప్ప పెద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## పొగురుపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- టిడిపి పార్టీ ప్రెసిడెంట్ సురేష్



గుడిపల్లి మార్చి 29 మనం న్యూస్: నేడు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ సంద ర్భంగా పార్టీ ప్రెసిడెంట్ సురేష్ పార్టీ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభిం చారు. అనంతరం వెళ్లి, చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడు కల్లో భాగంగా సురేష్ మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## సోమలలో పండిత్ దీన దయాల్ కార్యక్రమం




సోమల మార్చి 29 మనం న్యూస్:పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ పై శిక్షణ మహా అభియాన్ కార్యక్రమం రెండోవ రోజు ఆదివారం సోమల గ్రామం లోని బీజేపీ పార్టీ ఆఫీసు నందు ఘనంగా నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో బిజెపి చిత్తూరు జిల్లా పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కన్వీనర్ చిట్టి బాబు పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్ గన్నా మదన్ మోహన్ బాబు సోమల మండల ప్రెసిడెండ్ హిమగిరి మరియు వెంకట్రామణ నాయుడు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి




వెదురు కుప్పం. మనం మార్చి 29: వెదురుకుప్పం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలుజాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ , ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండల కేంద్రంలో మండల టిడిపి అధ్యక్షులు మోహన్ మురళి ఆధ్వర్యంలో 44వ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఏఎంసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవరాజు నాయుడు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి చెంగల్రాయ రెడ్డి, క్లస్టర్ కన్వీనర్ 3 చంద్రబాబు రెడ్డి క్లస్టర్ కన్వీనర్ 4 రమణారెడ్డి యూనిట్ కన్వీనర్ కిరణ్ యాదవ్ యూనిట్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి యూనిట్ కన్వీనర్ రాజశేఖర్ వర్మ యూనిట్ కన్వీనర్ తిరుమలరెడ్డి ముఖ్య నాయకులు నరసింహ యాదవ్, విక్రమ్ రెడ్డి,బాబు రెడ్డి, పూతగంటివెంకటేష్, వర ప్రసాద్ , బాబు నాయుడు, యువరాజు నాయుడు,శ్రీరాముల నాయుడు , మనోహర్ నాయుడు, చిరంజీవి నాయుడు, చంద్రబాబు నాయుడు,రాజారెడ్డి, నాదముని రెడ్డి, అబుల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఏఎంసి రెడ్డి, అనిల్, మాధవ నాయుడు, ఢిల్లీ రాణి, లక్ష్మీ రెడ్డి, జయరాం రెడ్డి, రాజశేఖర్ వర్మ, పార్థసారథి, రవి, యోగి, శేషాద్రి, ప్రశాంత్, భాస్కర్ రెడ్డి, తిమ్మరాజు, ముని కృష్ణారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యువ కుమార్ రెడ్డి, రాంబాబు రెడ్డి, విజయ నరసింహారెడ్డి, నాగరాజు రెడ్డి, చిన్నమ్మ రెడ్డి, కుమార్, మహేష్, బాబు నాయుడు, బాలాజీ రెడ్డి, ఎల్ వంశీ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిష్కరణ దినోత్సవం

- నందమూరి తారక రామారావు చేపట్టిన పార్టీ
- ఎన్టీ రామారావు చిత్రపటానికి పూజలు చేసి పాలాభిషేకం

బంగారు పాల్యం మార్చి 29 మనం న్యూస్. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర దిగుంగత ముఖ్యమంత్రి నటరత్న భౌమ నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దిగుంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గురువారం ఆదివారం44వ తెలుగుదేశం పార్టీ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా బంగారుపాలెం మండలంలోని. బెంగళూరు చెన్నై జాతీయ రహదారి పక్కనే ఎన్టీఆర్ జెండా ఎగరేసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఉంచి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్. మండల పార్టీ అధ్యక్షులు ధరణి నాయుడు. గౌరవ అధ్యక్షులు ఎన్ పి.ప్రకాష్. మాజీ మార్కెట్ చైర్మన్ జయచంద్ర నాయుడు.ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్. రాధా. తగ్గువారు పల్లి వైస్ సర్పంచి మండల ఉపాధ్యక్షులు లోకనవనాయుడు. సింగల్ విందు అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. మైనార్టీ యువ నాయకుడు ఆరిఫ్. జాకీర్. తుమ్మ కుప్పం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రమేషు. యువత గిరిబాబు. మోహన్ నాయుడు. రవి నాయుడు. టేకు మంద టిడిపి నాయకులు మనీ. ఏ గుడి భాస్కర్. ఎద్దుల వాళ్ళ పల్లి గోవిందస్వామి. దేవాని. నలగాంపల్లి. కేజీ సత్రం. సంక్రాంతి పల్లి మాజీ జెడ్పిటిసి కళావతి మహేంద్ర. వాడ వాడలా ఎన్టీఆర్ చిత్రం ఉంచి పూలమాలవేసి 44వ తెలుగుదేశం పార్టీ ఆవిష్కరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.



# మానవత్వానికి మానవరూపం అన్న ఎన్టీఆర్:!

- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం:!
- జగన్ క్రూరత్వానికి ప్రజలు బలైపోయారు:!
- పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్:!








పూతలపట్టు మార్చి 29 మనం న్యూస్: మనిషి రూపంలో దేవుడిలా అవతరించి మానవత్వానికి మానవరూపం దాల్చిన అన్న నందమూరి తారక రామారావు అంటూ పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కొనియాడారు .నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ 44 ఆ ఆవిర్భావ దినోత్సవసం పూర్తయిన సందర్భంగా ఆదివారం పూతలపట్టు లోనే తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ ఎగరవేశారు అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దొరబాబు చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పూతలపట్టుఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొనిఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎదురులేని పార్టీ లేనందున తెలుగువారి ఆత్మగౌరవాన్ని నింపడం కోసం 1982వ సంవత్సరం అన్నఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ నందు స్థాపించడం జరిగిందన్నారు తెలుగుదేశంపార్టీ పెట్టి తొమ్మిది నెలల కాలంలో నందమూరి తారక రామారావుముఖ్యమంత్రి పదవిని చేపట్టడం దేశంలో ఎక్కడా లేదని ఆయన అన్నారు ఆ ఘనత కేవలం నందమూరి తారక రామారావుకి దక్కుతుందన్నారు ఆయన మరణించిన ప్రజలగుండెల్లోబ్రతికి ఉన్నాడని కొనియాడారు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పదం లో నడిపిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదే తరహాలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని కొనియాడారు 2019లో జరిగిన ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ గెలుచుకున్న అనంతరం జగన్ మోహన్ రెడ్డి 5 సంవత్సర కాలంలో జగన్ ధమాకాండ క్రూరత్వానికి ప్రజలు బలైపోయారు అన్నారు రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం ఎమ్మెల్యేలు ఎంపీలు నో,జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఎదురులేని మనిషిగా తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను చిత్రంకు గురి గురిచేసినసంఘటన జరిగిందన్నారు తన సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణను అనేక ఇబ్బందులు పెట్టి జైలపాలు చేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి ఆ ఘనత దక్కిందన్నారు రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో మండల స్థాయిలో వైసీపీ పార్టీ నాయకులు అరాచకాలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి ఎంతో మందిని జైల్లో పెట్టించడం జరిగిందన్నారు ఒక ఎస్సీ డాక్టర్ చిత్రహింసలకు గురిచేసి బానే మృతి చెందే విధంగా చేయడం జరిగిందన్నారు మా దళితుడు అంటూ ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకుని వస్తున్నాడు జగన్మోహన్ రెడ్డి దళితులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు చివరికి ఓ చెల్లిని కూడా వదలకుండా ఇబ్బందులు పాలు చేసిన సంఘటన కూడా అందరికి తెలిసిందే అన్నారుఆయన ధమలకాండ కు ఎంతోమంది ప్రజలు నాయకులు కార్యకర్తలు జైలు పాలైన సంఘటన కూడా జరిగిందన్నారు అడుగడుగునా తెలుగుదేశం పార్టీకి అడ్డంకులు సృష్టించి కార్యకర్తలను భయ భ్రాంతులకు గురిచేసిన సంఘటన జరిగిందన్నారు జగన్మోహన్ రెడ్డికి తన పార్టీ నాయకులకు ఘనత వర్తిస్తుందని అలాంటి పార్టీ రాష్ట్రంలో నామరూపాలు లేకుండా చేయడమే తెలుగుదేశం పార్టీ యొక్క కార్యకర్తల నాయకుల ముఖ్య ఉద్దేశం అన్నారు ఇవ్వగలంపాదయాత్ర చేపడుతున్న నారా లోకేష్ కనీసం కుర్చీపై నిలబడి మాట్లాడేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా పోలీసుల అడ్డుపెట్టుకొని కుర్చీని లాక్కొని మైక్ నే లాక్కోవడం వంటి ఇద్దరు మాటలకు పనులు చేశారని ఆయన అన్నారుఎన్నో చిత్రహింసలు పెట్టిన ఏ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడ లేదుఅన్నారు చంద్రబాబు నాయుడు రాజకీయంగా అడ్డ తగలతాడు అనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించి వయసును కూడా చూడకుండా 53 రోజులు జైల్లో పెట్టడం అలాంటి వైసిపి పార్టీని రాష్ట్రంలో కనిపించకుండా చేయాలనే ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క తెలుగుదేశం నాయకులు కంకణం కట్టుకోవాలన ఆయన పిలుపునిచ్చారు అనంతరం తెలుగుదేశం పార్టీ పెట్టి44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన నారుపూతలపట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం కార్యకర్తలపై జనసేన పార్టీ నాయకులు సోషల్ మీడియా తప్పుడు కేసులు పనాయించే20 రోజులపాటు జైల్లో పెట్టించడం కూడా జరిగిందన్నారు అలాంటి వారిని ఘనంగా సత్కరించాలని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేశాయని అందువలన కష్టాలకు ఎదుటి నిలిచిన వారిని సన్మానించారు కార్యక్రమంలో కాణిపాకం పాలకమండలి సభ్యుడు పోటు కనుమ చెందిన నాగరాజు నాయుడు తెలుగుదేశంపార్టీ అభివృద్ధి కోసం 50 వేల ఒక్క రూపాయిని ఎమ్మెల్యే మురళీమోహన్ చేతికి అందించారుపార్టీ అభివృద్ధి కోసం నిదురనే వాడుకోవాలని సూచించారు టీ.ఎన్.ఎస్.ఎఫ్ ,రాష్ట్ర నాయకులు యువరాజు నాయుడు,కాణిపాకం బోర్డు మెంబర్ నాగరాజు నాయుడు, మండలాలకు సంబంధించి కన్వీనర్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ నాయుడు, డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి ,సి కె లావణ్య గంగారపు గోపి, బిజెపి అధ్యక్షుడు ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు మనోహర్, కొత్తకోట బాబురావు, మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి ,గుంటూరు మురళి ,వాణిజ్యవిభాగ అధ్యక్షులు హిమగిరి నాయుడు, ఎల్బీ , ఐ,లోకేష్ , గొడుగు దాము, భాను ప్రసాద్, సుధాకర్ ,ధరణి ప్రసాద్, గిరిధర్ ,సర్పంచ్ గల్లా రాధాకృష్ణ ,ఏకాంబరం, మునిరాజులు, రామంజులు , కోదండ యాదవ్అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు అభిమానులు 44 వా ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి వచ్చారు ఆ కార్యక్రమంలో పూతలపట్టు సీఐ గోపి తన సిబ్బందితో వచ్చి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేసి కార్యక్రమం ముగిసే వరకు అక్కడే పరిరక్షణ చేస్తూ వచ్చారు

# సమాచార హక్కుతో సామాజిక న్యాయం వైపు అడుగులు

- (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్
- సంస్థకు విజయవం తంగా సంవత్సరం పూర్తి




బంగారుపాలెం మార్చి 29 మనం న్యూస్: బంగారుపాళ్యం పట్టణంలో (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ వ్యవస్థాపకులు పొన్నా రవి కుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర ఆద్వర్యంలో (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఏర్పాటుతో పాటు సంస్థ యొక్క మొదటి వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సమాజంలో పారదర్శకత, బాధ్యతాయుత పాలన మరియు సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ఏర్పడిన (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ సంస్థ తన స్థాపనకు నేటితో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. గ్రామ స్థాయి నుండి ప్రజలకు సమాచార హక్కు చట్టం-2005 గురించి అవగాహన కల్పించడం అనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రారంభమైన ఈ సంస్థ, తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. సాధారణంగా ఎన్నో సంస్థలు ఉన్నప్పటికీ, ఈ సంస్థకు ప్రత్యేకత ఏమిటంటే – ఇందులోని ప్రతి సభ్యుడు "ఇది నా సంస్థ" అనే బాధ్యతతో పనిచేయడం. ఈ సమిష్టి భావనతో సంస్థ వేగంగా ముందుకు సాగుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తోంది.కుల, మత భేదాలకు అతీతంగా అసమానతలు లేని సమాజం అనే నినాదంతో ఈ సంస్థ తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చాలా మందికి సమాచార హక్కు చట్టం గురించి అవగాహన లేకపోవడం గమనించిన సంస్థ, విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తోంది. ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల ద్వారా ప్రజలు తమ హక్కులను తెలుసుకొని, ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారాన్ని సులభంగా పొందే దిశగా ముందడుగు వేస్తున్నారు. అంతేకాకుండా, ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల్లో పారదర్శకత పెరగడం, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడం కోసం సంస్థ నిరంతరం కృషి చేస్తోంది.అవినీతి రహిత సమాజం నిర్మాణం లక్ష్యంగా, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం "(ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్" సంస్థ తన సేవలను మరింత విస్తరించడానికి సంకల్పంతో ముందుకు సాగుతోంది. భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి పౌరుడికి సమాచార హక్కు చట్టంపై స్పష్టమైన అవగాహన కల్పించడమే తమ ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు

## ముగిసేది పదవీకాలం మాత్రమే-నాలో సేవాభావం సేవాగుణం కాదు!

- వే నూతన పల్లె వైసిపి సర్పంచ్ ప్రవీణ్ .!



పూతలపట్టు మార్చి 29 మనం న్యూస్: ముగిసేది పదవీకాలం మాత్రమే నాలో సేవాభావం సేవాగుణం కాదని వేణుతనపల్లి వైసిపి సర్పంచ్ ప్రవీణ్ ఆదివారం పూతలపట్టులో విలేకరులకు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సర్పంచిగా గెలుపొంది నాటి నుండి ఐదు సంవత్సరాల కాలంగా నిరంతరామంగా ప్రజలకు సేవ చేయడం వంటి కార్యక్రమాలు నేటికీ కొనసాగు తున్నానని గ్రామ పంచాయతీ ప్రజలు నాపై నమ్మకంతో నన్ను సర్పంచిగా గెలవడానికి కృషి చేయడం జరిగిందని ఆయన అన్నార సర్పంచ్ పదవి కాలం ఏప్రిల్ 2న ముగుస్తుందని అని తెలిపారు ప్రజలకు సేవ చేయడం కోసం పదవి ముఖ్యం కాదని పదవి లేకున్నా ప్రజాసేవ చేయడంలో తన ఎప్పుడు ఎల్లప్పుడూ ప్రజలకు అండదండ లుగా ఉంటానని ఆయన తెలియజేశారు ఐదు సంవత్సరాల కాలంలో తన పంచాయతీకి ఎన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు ఈ మధ్యకాలంలో ఆ పంచాయతీ నందు బస్సు ఏర్పాటు చేయడం బస్సు షెల్టర,సీ,సీ, రోడ్లు కూడా నిర్మాణ చేపట్టడం జరిగిందని తెలియజేశారు నాకు అండదండలుగా నిలిచిన సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు నా ఊపిరి ఉన్నంతవరకు గ్రామ ప్రజలకు అండగా ఉంటానని ఆయన కొనియాడారు వైసిపి గ్రామ ప్రజలకు యువతకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అన్నారు ఎవరినైనాతెలసో తెలియకుండా నొప్పించి ఉంటే మన మన్నించాలని ఆయన కోరారు ప్రజల, వైసిపి కోసం పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు 2029వ సంవత్సరం జరుగు శాసనసభ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తన యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు అందులకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కొనియాడారు

## తడబడిన తత్వవేత్తలు



చిత్తూరు నగరంలో సంచలనం కలిగించిన థియొసాఫికల్ సొసైటీ భూముల వ్యవహారంలో సొసైటీ సభ్యులు తడబాటు ప్రదర్శించారు. శనివారం విలేకరుల సమావేశంలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మధ్యలోనే అర్థాంతరంగా ముగించారు. భూమి యాజమాన్య పత్రాల గురించి అడిగిన విలేకరులకు మీకెందుకు సమాధానం చెప్పాలని ఎదురు ప్రశ్నించారు. మా సంస్థకు చెందిన డాక్యుమెంట్లు మీకెందుకు ఇవ్వాలని తిరగబడ్డారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు దాటవేత సమాధానాలు చెబుతూ తాము చెప్పింది మాత్రమే వినాలని ఆదేశించేలా మాట్లాడారు. అయితే విలేకరుల వరుస ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి అయిన సొసైటీ సభ్యులు సమావేశాన్ని మధ్యలోనే ముగించి లేచి వెళ్లిపోయారు. అయితే రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పత్రాలను సోమవారం అందజేస్తామని వారిలో ఒకరు చెప్పడం గమనార్హం. కోట్లు విలువ చేసే భూములను ఎక్కడో వారణాశిలో ఉండే వాళ్లు అమ్మివెయ్యడం, వందేళ్ల ముందు విరాళంగా ఇచ్చిన భూమిని ఇప్పుడు ఎలా అమ్ముతారు అనే ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం



పుత్తూరు మార్చి 29 మనం న్యూస్: నగరి నియోజకవర్గంలో దోపిడీకి గురవుతున్న గ్రావెల్, ఇసుక, గ్రానైటు వంటి సహజ వనరులను కాపాడుతానని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు అన్నారు. ఆదివారం ఎంబి రోడ్డులో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు వ్యతిరేకంగా స్వర్గీయ ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారని తెలిపారు. స్థానికేతరులైన కొందరు నాయకులు గత పది సంవత్సరాలుగా నగరి నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయల విలువైన సహజ వనరులను తరలించుకు పోతున్నారని ఆరోపించారు. స్థానికుడిగా దానిని అడ్డుకునేందుకు పోరాడాలని తాను సంకల్పించానని తెలిపారు. నగరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా తన పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవినాయుడు,ధనపాల్,బాలాజీ నాయుడు,మణికంఠ,పాండురంగయ్య,కృష్ణమూర్తి ,ఆనందయ్య,మేఘనాథ్ ,ప్రవీణ్ ,కిషోర్,జగన్మోహన్ ,రోసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి అన్న వారికి కడుపు నింపడమే మానవ జీవితానికి సార్ధకత.

- గుండ్లూరు నారాయణమ్మ రెండవ వర్ధంతి నేడు



పీలేరు మార్చి 29 మనం న్యూస్: ఆకలి అన్నవారికి కడుపునింపటమే మానవ జీవితానికి సార్ధకత చేకూరుతుం దని కీ "శే గుండ్లూరు నారాయణమ్మW/0 లేట్ గుండ్లూరు నాగయ్య అంటుండే వారిని ఆమె రెండో వర్ధంతి సందర్భంగా సోమవారం కుమారులు గుర్తు చేసుకున్నారు. ఆకలితో ఇంటికి వచ్చిన శత్రువులకైన కడుపునిండా భోజనం పెట్టి పంపాలన్నది అమ్మ ఆలోచనని అమ్మలేని లోటు తీరనదని అమ్మ జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ అమ్మ ఏ లోకంలో ఉన్న పుణ్యలోకాలు చేరాలని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూకుమారులు కీ "శే జి.ఎన్ రామకృష్ణ- సావిత్రమ్మ, గుండ్లూరు జయ శంకర, గుండ్లూరు గోపి మనం (రిపోర్టర్ ) కుమార్తె కామాక్షి శారద రామనారాయణ మనవాళ్లు గుండ్లూరు వెంకటేష్, కామాక్షి నాగేంద్ర సునీత, మనీషా, బాలాజీ ముని మనవరాలు ఆద్యశ్రీ,, వేదిక. రెండో వర్ధంతి సందర్భంగా అమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించి తల్లిదండ్రులను రుణం తీర్చుకోవడం బిడ్డల బాధ్యతని తల్లిదండ్రులు బరువు భారం కారాదని వాళ్ళ పోషణ మన అందరి బాధ్యతని అన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేసిన నేస్తం సేవా సమితి.

సత్యవేడు, మార్చి 29,మనం న్యూస్. సత్యవేడులో పెరుగుతున్న వేసవి తాపానికి ఉపశమనం కలిగించేందుకు నేస్తం సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్లాక్ టవర్, బస్టాండ్, కాళమనాయుడు పేట చెక్ పోస్ట్ ల వద్ద చల్లని మజ్జిగను అందజేస్తూ ప్రయాణికుల దాహార్తిని తీర్చారు అధ్యక్షులు అరుణాచలం రాంబాబు మాట్లాడుతూ, ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తమవంతు సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజానికి అండగా నిలుస్తామన్నారు.కార్యక్రమంలో సమితి సభ్యులు దామోదరం నవీన్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

గుడిపాల. మార్చి 28 మనం న్యూస్ మండల వ్యాప్తంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు స్థానిక గుడిపాల గ్రామపంచాయతీ నందు నియోజకవర్గ మహిళా అధికార ప్రతినిధి తుమ్మల లలిత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీపీ గొల్ల హరి ప్రసాద్ చౌదరి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు సింగల్ విండో అధ్యక్షులు ప్రతాప్ నాయుడు తదితరులు తెలుగుదేశం జెండాను ఎగురవేయడంతోపాటు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పార్టీని ప్రారంభించడం జరిగిందని 44 సంవత్సరాల తర్వాత కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అదే సిద్ధాంతం మీద ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీ లోనూ స్థానిక నాయకులచే టిడిపి పార్టీ జండాలు ఎగురు వేసి టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిల్ కుమార్ మహిళా అధికార ప్రతినిధి తుమ్మల లలిత నాయకులు శంకర్ చౌదరి శ్రీనివాసులు నాయుడు మధుసూదన్ నాయుడు రవినాయుడు శింబు సుధాకర్ నాయుడు యోగానందం గోపి శంకరనాయుడు కూటమి ప్రభుత్వం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చిన్నగొట్టిగల్లును దేశం పార్టీకి కంచుకోటగా చేద్దాం ...!

- అధ్యక్షుడు బెల్లంకొండ మురళి
- టిడిపి పూర్వ వైభవం కోసం కృషి చేద్దాం..!
- క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్
- మరో 30 యేండ్లు భవిష్యత్తు మనదే...! చైర్మన్ ముత్తం ప్రభాకర్
- టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో వక్తల ఉపోద్ఘాతాలు



చిన్నగొట్టిగల్లు మార్చి 29 మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండలాన్ని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా చేద్దామని ఆ పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండలంలోని 13 పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 9నెలలు కాలంలోనే ఎన్నో ఘన విజయాలను సాధించి రాష్ట్ర భవిష్యత్తుకు భరోసాగా నిలిచిందన్నారు. అదే స్ఫూర్తితో గత ఎన్నికలలో మునుపెన్నడూ లేని విధంగా చిన్నగొట్టిగల్లు మండలంలో 1600 ఓట్లు కు పైగా మెజారిటీని సాధించి చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీ జెండా రెపరెపలాడే చేసిందన్నారు.చరిత్రను సృష్టించాలన్నా, చరిత్రను తిరగరాయాలన్న అది తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమవుతుందన్నారు. పార్టీ శ్రేణుల సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీ ఆశయాలను సాధిద్దాం అన్నారు. క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ మై టిడిపి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రతి టిడిపి కార్యకర్త తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా అన్నారు. సింగల్ విండో చైర్మన్ ముత్తం ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి పాలనలో మరో 30ఏళ్ల పాటు ఆంధ్ర రాష్ట్రానికి సుస్థిర పాలన అందిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండలంలో చరిత్రను సృష్టిస్తుందన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం భారీగా కేకును కట్ చేసి పార్టీ శ్రేణులు ఒకరికొకరు పంచి పెట్టుకొని తమ సంతోష ఆనందాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బసవయ్యపాలెంలో టిడిపి 44వ వార్షికోత్సవ సంబరాలు



శ్రీకాళహస్తి రూరల్, మార్చి29,మనం న్యూస్:బసవయ్యపాలెం గ్రామం, తొట్టంబేడు మండలంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు ఆశయాలను స్మరించుకుంటూ నాయకులు నివాళులర్పించారు.అలాగే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని మరియు ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కడూరు కమల్ కుమార్,వేము కోదండరామయ్య, చొక్కాని నాదముని, తోటకూర బాలకృష్ణ,అక్కుపల్లి సీతారామయ్య, ,నాదముని,సాంబయ్య,స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



రామసముద్రం, మార్చ్ 29 మనం న్యూస్ :మండలంలో తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చెంబకూరు, పంచాయితీ కేంద్రంలో ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జండాను ఎగురావేసి తమ అభిమానాన్ని చాటుకొన్నారు. అనంతరం సీనియర్ నాయకులకు దుస్సాలావులతో సన్మానించిన మిఠాయియులు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిప్పన్న, సింగిల్ విండో చేర్మెన్ సీతప్ప, టేకుపల్లి రమణ, టేకుపల్లి రాంమ్మూర్తి, రంగానికి వెంకటేష్, ఇంజం వెంకట రమణ,పూలకుంట్లపల్లి నాగరాజా రెడ్డెప్ప నాయుడు,మార్కెట్ డైరెక్టర్ మని టైలర్ మని,నాగప్ప, కొమ్ము శీనా సుబ్రహ్మణ్యం నాయుడు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నలగం పల్లి గ్రామపంచాయతీలో 44వ టిడిపి ఆవిష్కరణ దినోత్సవం



బంగారుపాళ్యం మార్చి 29 మనం న్యూస్ బంగారుపాలెం మండలంలోని నలగం పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారంతెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నలగాంపల్లె గ్రామ సర్పంచ్ షీభా స్వామి దాసు,యం .పి.టి.సి ప్రసన్న విజయ్ ల ఆధ్వర్యంలో నలగాంపల్లె గ్రామంలో పశు యన్.టి.ఆర్.చిత్ర పటానికి పూజలు నిర్వహించి టిడిపి జెండా ఎగురవేసి గ్రామస్థులుకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బంగారు పాళ్యం ఎ.యం.సి.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యన్.పి.జయచంద్రనాయుడు , గుంతూరు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బి.సి.రవీంద్రనాయుడు,బంగారు పాళ్యం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బుసా జనార్ధన్ గౌడ్, టిడిపి సీనియర్ నేత యన్.పి.రాధాక్రిష్ణ, చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్, టిడిపి నలగాంపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు యన్.పి.కోదండ రామానాయుడు, ప్రధాన కార్యదర్శి బుసా మాధవ రావు, ఉపాధ్యక్షులు యం.వరదరాజులు,గ్రామ నాయకులు చంద్రయ్య శెట్టి,బుసా గోపినాద్ వార్డు సభ్యులు బుసా సుధాకర్, సావిత్రమ్మ గ్రామయువత పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలతో ముందుకు సాగుదాం: టిడిపి నేతల పిలుపు

- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి




శ్రీకాళహస్తి, మార్చి 29,మనం న్యూస్:శ్రీకాళహస్తి పట్టణంలోని రామసేతు వంతెన వద్ద తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు ఆశయాలను స్మరించుకుంటూ నాయకులు నివాళులర్పించారు.అలాగే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు విజయకుమార్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు కంటా రమేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ -తెలుగు జాతి కీర్తినీయుడు..! అధ్యక్షుడు దేశిరెడ్డి రఘు నాథ్

- టిడిపి ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం - ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు
- టిడిపి తోనే భవిష్యత్తు - రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ మధు



చిన్నగొట్టిగల్లు( ఎర్రావారిపాలెం) మార్చి 29 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు తెలుగుజాతి కీర్తినీయుడని ఎర్రావారి పాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దేశి రెడ్డి రఘునాథ్ అన్నారు. ఆదివారం ఎర్రావారిపాలెం లో పార్టీ అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ని స్థాపించి తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఎన్టీఆర్ ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్నారు. రాజకీయ రంగంలోనూ సినీ రంగంలోనూ నందమూరి తారక రామారావుకు మించిన వారే లేరని అన్నారు. రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ మదన్ మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే రాజ్యాధికారాన్ని చేపట్టి రెండు రూపాయల కిలో బియ్యం పథకంతో పేదోళ్ల ఆకలి బాధలను తీర్చిన మహనీయుడని అన్నారు. విప్లవాత్మకమైన సంస్కరణలతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర భవిష్యత్తుకు భరోసానిచ్చేలా ఆవిర్భవించిందన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిగా ఉన్నందుకు తానేంతో గర్విస్తున్నాను.కూటమి పాలనలో ఎమ్మెల్యే పులివర్తి నాని తోనే మన భావితరాల వారి భవిష్యత్ కు శాశ్వత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నాయకులు అశోక్ రెడ్డి, నిరంజన్,చిన్నప్పరెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనలు మేరకు మై టిడిపి యాప్ ను ప్రతి కార్యకర్త డౌన్లోడ్ చేసుకొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భారీగా కేకులు కట్ చేసి ఒకరికొకరు పంచి పెట్టుకుని తమ ఆనంద సంతోషాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్‌సీపీ నాయకుని పాడె మోసిన ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి

- లీలాయాదవ్ మరణం ఆ కుటుంబానికి, పార్టీకి తీరని లోటు
- కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన చెవిరెడ్డి
- కన్నీటి వీడ్కోలు పలికిన పార్టీ నేతలు, కార్యకర్తలు

తిరుపతి మార్చి 29 మనం న్యూస్:చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేసిన యువ నాయకుడు తుంటి లీలాయాదవ్ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి కుటుంబం దిగ్భ్రాంతికి గురైంది. చెవిరెడ్డికి ప్రధాన అనుచరుడుగా తన ఎన్నికల్లో చురుగ్గా పనిచేసిన లీలాయాదవ్ మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హుటాహుటిన హైదరాబాదు నుంచి బయలుదేరి తిరుపతి వచ్చారు. అనంతరం తిరుపతి రూరల్ మండలం రణధీరపురం పంచాయతీ బీటీఆర్ కాలనీ 6వ లైన్‌లో నివాసం వుంటున్న లీలాయాదవ్ ఇంటికి చేరుకుని మృత దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. లీలాయాదవ్ సతీమణి ఎంపీటీసీ లక్ష్మిని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ప్రారంభమైన అంతిమ యాత్రలో కొంత దూరం పాడె మోసిన చెవిరెడ్డి మృతుని ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. లీలాయాదవ్ మరణం ఆ కుటుంబానికే కాకుండా పార్టీకి తీరని లోటని ఆవేదనను వ్యక్తం చేశారు. చెవిరెడ్డి రాకతో లీలాయాదవ్ సోదరుడు తుంటి సుధాయాదవ్‌తో పాటు ఇతర కుటుంబీకులు కన్నీరు మున్నీరై ఏడుస్తుండగా ఓదార్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు కన్నీటి వీడ్కోలు పలికారు.

## రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ వేడుకలు



ఏర్పేడు,మార్చి29,మనంన్యూస్:తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ రాజుల కండ్రిగ గ్రామమందు 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎక్స్ సర్పంచ్ రాయపనేనిరవినాయుడు మరియు రాజుల కండ్రిగ టిడిపిక్లస్టర్ గుండ్రాజు మురళిరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాయపనేని రవి నాయుడు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా 1982 మార్చి 28న విశ్వవిఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటితో విజయవంతంగా 44 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. గుండ్రాజు మురళి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొలి ప్రధాన ప్రాంతీయ పార్టీగా చరిత్ర సృష్టించిన టిడిపి, ఈ మైలురాయిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిరాజు మాధవ రాజు, డీలర్ కడివెల్ల మణి కంఠ రాజు,చంగల్ రాజు, ఎక్స్ వైస్ సర్పంచ్ సూరపరాజు సుబ్రహ్మణ్యం రాజు, శ్రీనివాసులు రాజు, జగదాభి చంగ ముని, జగదాభి నాగరాజు,రాయపనేని హరి ప్రసాద్ నాయుడు,చెంగల్ రాజు, శంకర్ నాయుడు పాల్గొన్నారు.

## "సమాజమే దేవాలయం" నినాదంతో టిడిపి వేడుకలు




శ్రీకాళహస్తి, మార్చి29, మనం న్యూస్:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత మన ముఖ్యమంత్రివర్యులు మన్యశ్రీ నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు, మన శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో , పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ అధ్యక్షతన శ్రీకాళహస్తి పట్టణం 19 వ వార్డు నందు జెండా ఆవిష్కరించందం జరిగింది. "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అనే మహోన్నత నినాదంతో స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం 19వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈరోజు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, దేవస్థానం పాలకమండలి సభ్యులు జి.గోపీనాథ్, కో క్లస్టర్ G.H.కృష్ణ, వార్డు అధ్యక్షుడు మధు, వెంకట్రామా నాయుడు, భాస్కర్ నాయుడు, హేమంత్ కుమార్ ,రమణయ్య నాయుడు, గోపి నాయుడు, కార్తీక్, కుమార్ నాయుడు, తెలుగు దేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని బలోపేతం చేస్తా - అధ్యక్షుడు కిషోర్ కుమార్

- కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహనలు కల్పిస్తున్న వైనం



చిన్నగొట్టిగల్లు మార్చి 29 మనం న్యూస్: భారతీయ జనతా పార్టీని చిన్నగొట్టిగల్లు మండలంలో గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేస్తానని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిషోర్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ ఏపీ 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో భారతదేశం సమగ్ర అభివృద్ధిని సాధిస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లి చైతన్యవంతులు చేస్తున్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి పార్టీ ని గ్రామస్థాయి నుంచి విజయం సాధించేలా పార్టీ క్యాడర్ను బలోపేతం చేస్తున్నట్టు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు కొండంత అండగా ఉంటానని వారికి ఏ అవసరం ఉన్న నేనున్నాను అనే భరోసాను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు వెంకటరమణ, వేదవతి, అనిత, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆవిర్భావ దినోత్సవం

- ఎన్టీఆర్ ఆశయాలు అనుగుణంగా పార్టీని బలోపేతం చేద్దాం: ఎస్ సి వి నాయుడు



శ్రీకాళహస్తి, మార్చి29,మనం న్యూస్ :శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నాయుడు స్వగృహంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నాయుడు, ముని రామయ్య, ఎస్సీవీ దిలీప్ నాయుడులు టిడిపి జెండాను సంయుక్తంగా ఆవిష్కరించారు. టిడిపి జిందాబాద్, ఎన్టీఆర్ అమర్ రహే, చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు జరిపి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆది నుంచి టిడిపి పార్టీలో ఉన్న పార్టీ సీనియర్ నాయకులును ఎస్సీ వి నాయుడు శాలువ ల తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ ఎన్టీఆర్ సమాజంలో మార్పులు తెచ్చి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని, నేడు తూర్పు మండలాల్లో మూడు పంటలు పడుతున్నాయంటే ఎన్టీఆర్ పుణ్యమే అని అన్నారు. ఎన్టీఆర్ నాడు సమాజంలోని అరాచక పరిస్థితులను గమనించి బడుగు బలహీన వర్గాలు, పేదల అభ్యున్నత కోసం, సమాజమే దేవాలయంగా సేవాభావంతో రాజకీయాల్లోకి వచ్చి పెను మార్పులు తెచ్చారని గుర్తు చేశారు.నైతికత, నిస్వార్థ సేవభావంతో సేవ చేసే వారిని ఎంపిక చేసి సమాజంలో మార్పులు తీసుకొచ్చి పేదలకు గూడు, గుడ్డ, కూడు కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ ను తీసుకువచ్చి ఈ ప్రాంతాలను డెల్టాగా మార్చారని, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేసుకోవాలన్నారు. రాష్ట్రానికి అమరావతిని శాశ్వత రాజధానిగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం చారిత్రాత్మకం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు దోహదపడేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కృషికి రాష్ట్ర ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు గురుదశరథన్, నారాయణ యాదవ్, రాధాకృష్ణ, కృష్ణమ నాయుడు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం తెలుగు రైతు ఉపాధ్యక్షులు తక్కలపాటి ప్రకాష్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, మాజీ కౌన్సిలట్లు అంజూరు సుధాకర్, ప్రసాద్ నాయుడు, కొణతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు, హరి నాయుడు, సుదర్శన్ నాయుడు, ఇర్ల కిషోర్, అంజూరు రఘురామ్,కయ్యూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# సంగరాజు భాస్కర్ రాజుకు 'భాషా శాస్త్రవేత్త' పురస్కారం






తిరుపతి,మార్చి 30,మనం న్యూస్:ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి ఒక్క గురువుకు మాత్రమే ఉందని, లక్షలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ప్రతి ఉపాధ్యాయుడు ఒక స్ఫూర్తిప్రదాత అని మేక్ మై బేబీస్ జీనియస్ స్కూల్ చైర్మన్ సంగరాజు భాస్కర్ రాజు పేర్కొన్నారు. భాషా రంగంలో ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తించి, నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆయనకు ప్రతిష్టాత్మకమైన "భాషా శాస్త్రవేత్త" పురస్కారాన్ని తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి , ZP Dy.CEO, జి. వెంకట నారాయణ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి ఖాదీ కాలనీలోని పాఠశాల ప్రాంగణంలో భాస్కర్ రాజుకు ఘనంగా అభినందన సభ నిర్వహించి, సత్కరించారు.ఈ సందర్భంగా భాస్కర్ రాజు మాట్లాడుతూ.. ఒక విద్యార్థి రెండు చేతులతో రాసేలా, కేవలం 23 రోజుల్లోనే 130 మంది విద్యార్థులు మూడు భాషలను రెండు చేతులతో రాసే ప్రావీణ్యం సంపాదించేలా తీర్చిదిద్దినందుకు గాను, ఒకేసారి ఏడు ప్రపంచ రికార్డులు అందుకోవడం అపారమైన ఆనందాన్ని ఇస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఈ గుర్తింపు తన విద్యా సేవలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అపుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు ఎన్. విశ్వనాథ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకట రమణా రెడ్డి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేంద్ర గౌడ్, ఇంటర్నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి వెంకటాచారి చింతపట్ల, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ రవికుమార్, విశ్వం వరల్డ్ రికార్డ్ కోఆర్డినేటర్ సయ్యద్ బాజీ, గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్ కోఆర్డినేటర్ వాంజా మాలతీ నాయుడు, జై ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ కోనార్క్ వెంకట్ కుమార్, మరియు డైమండ్ వరల్డ్ రికార్డ్ ఏపీ కోఆర్డినేటర్ పద్దు వెంకట్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యావేత్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సదుంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మనం న్యూస్ సదుం మార్చి 29:అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం బస్టాండ్ లో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రెడ్డి ప్రసాద్ రెడ్డి ఒకటి ,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుడు మధుసూదన్ నాయుడు ఒకటి చొప్పున తెలుగుదేశం పార్టీ జెండాలను ఎగురవేసారు. అనంతరం 44 సంవత్సరాల గుర్తుగా 44 కిలోల కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయాలుగా నినాదంతో నందమూరి ఎన్టీ రామారావు ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చి అనేక మార్పులను చేపట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్ గౌడ్ , సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు వైస్ చైర్మన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులుఎర్రగుంట్ల శ్రీనివాసులు రెడ్డి, గట్టు రమేష్, నడిగడ్డ పవన్ కుమార్ రెడ్డి,వెంకటేష్, ముని రెడ్డి, వసంత కుమార్, డీఎస్ ఈశ్వర్ రెడ్డి, రాజారెడ్డి , పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు రెండు వర్గాలుగా బాణాసంచా కాల్చి రెండు చోట్ల జెండా ఎగురవేయడంతో కార్యకర్తలుఅసహనానికి లోనైనట్లు సమాచారం పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గుడిపల్లి మండలంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

- 44 ఏళ్లుగా తెలుగు ప్రజల జీవితంలో రాష్ట్ర జాతీయ రాజకీయాలలో వెలుగు నింపిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం.
- వాడవాడలా సగర్వంగా సంబరాలు జరుపుకుంటున్న పసుపు జెండా శ్రేణులు.




గుడిపల్లి మార్చి 29 మనం న్యూస్ :క్రమశిక్షణకు మారుపేరుగా,పేదల సంక్షేమమే ధ్యేయంగా,నందమూరి తారక రామారావు స్థాపించి గౌరవనీయ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అప్రతిహతంగా సాగుతున్న మన తెలుగుదేశం పార్టీ 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా గుడిపల్లి మండలంలో వాడవాడలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు ఆవిర్భావ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించి. జై తెలుగుదేశం పార్టీ నినాదాలతో మారు మోగిపోయింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ టి. ఏం. బాబు నాయుడు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవం, పేదలకు అన్నం బట్ట ఇల్లు కల్పించడం, సామాజిక న్యాయం, నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవంతో పార్టీ బలమైన అధికారపక్షంగా నిలిచింది అన్నారు. మరింత రోజుల్లో పార్టీని బలోపేతంగా ముందుకు తీసుకు వెళతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పంచాయతీ అధ్యక్షులు మండల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

- భక్తజన సంద్రమైన జానకి రాముల భజన మందిరం
- భక్తిశ్రద్ధలతో వేడుకను నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారులు



రేణిగుంట మనం ప్రతినిధి, మార్చి 29:రేణిగుంట పట్టణంలోని శ్రీ జానకి రాముల భజన మందిరం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. విశ్వావసు పరాభవ నామ సంవత్సర చైత్ర నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడింది.దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఇ. మునిశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు రేణిగుంట పుర ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన ఈ కళ్యాణోత్సవంలో పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య సీతమ్మ వారికి, శ్రీ రామచంద్రమూర్తికి మాంగళ్యధారణ గావించారు.సాంప్రదాయబద్ధంగా సాగిన ఈ వేడుకను వీక్షించిన భక్తులు తన్మయత్వంతో 'జై శ్రీరామ్' అంటూ నినదించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరియు పండితులు రామాయణంలోని విశేషాలను, శ్రీరాముని ఆదర్శ గుణాలను భక్తులకు వివరించారు. లోక కళ్యాణం కోసం రాముడు అవతరించిన తీరును, ధర్మబద్ధమైన జీవితం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపారు. అలాగే ఈ ఉత్సవాల్లో జరగబోయే పలు కార్యక్రమాల గురించి కూడా ఆలయ ధర్మకర్తల కమిటీ ప్రజలకు వివరించింది. అదేవిధంగా జరగబోయే పలు కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ముని రాజా, పీవీ వాసు, రాజేంద్ర, మల్లీ, పెరుమాళ్ నాడార్ వారితోపాటుగా రేణిగుంట పుర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఏర్పేడు మండలం బండారుపల్లిలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం

ఏర్పేడు,మార్చి29,మనం న్యూస్:బండారుపల్లి గ్రామంలో ఆదివారం టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం గురవారెడ్డి మాట్లాడుతూ 1982 మార్చి 29న కోట్లాది రూపాయల ఆదాయాన్ని వదులుకొని తెలుగు ప్రజల కోసం “కూడు, గూడు, గుడ్డ” అనే నినాదాలతో టిడిపిని స్థాపించిన ఎన్టీఆర్ గొప్పతనాన్ని స్మరించారు. పేదల సంక్షేమం కోసం రూ.2 కిలో బియ్యం, పక్కా గృహాలు, ఉచిత వస్త్రాల పంపిణీ వంటి పథకాలను ప్రవేశపెట్టిన మహానుభావుడని కొనియాడారు.మహిళలకు స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్ కల్పించి, అనేక మందిని ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దిన ఘనత టిడిపిదేనని పేర్కొన్నారు. ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.అలాగే రైతుల కోసం తెలుగు గంగ ప్రాజెక్ట్, మహిళల కోసం డ్వాక్రా సంఘాలు, దీపం పథకం వంటి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమం–అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, బూత్ కన్వీనర్లు శంకర్ రెడ్డి, మునికృష్ణ యాదవ్, విద్యా కమిటీ చైర్మన్ చెంచు రెడ్డి, ఉపాధ్యక్షులు మురళి, కృష్ణవేణి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.అనంత రాము



శ్రీకాళహస్తి,మార్చి29,మనం న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ & సైన్స్ అండ్ టెక్నాలజీ) జి.అనంత రాము కుటుంబ సమేతంగా దర్శనానికి విచ్చేసియున్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి బి.కె. వెంకటేశులు ఆయనను సాదరంగా ఆహ్వానించి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం..



మనం న్యూస్ సదుం మార్చి 29 : అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజక వర్గం సదుం మండల పరిధిలోని పుట్టా వారిపల్లె, తాటికుంటపాలెం పంచాయతీ రాచవారిపల్లె, తిమ్మానయన పల్లె , కల కటవారిపల్లె గ్రామాలలో వెలసిన శ్రీ సీత రామాలయాల్లో శనివారం రాత్రి ఆదివారం రోజులలో సీతారాముల కళ్యాణం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో పాటు పాలు పెరుగు తేనె పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేషంగా అలంకరించారు. సాయంత్రం పచ్చటి తోరణాల మధ్య సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాలను ట్రాక్టర్లో ఉంచి గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించారు. శ్రీరామనవమి నీ పురస్కరించుకొని ఆలయాలను వివిధ రకాల విద్యుత్ దీపాలు పచ్చని తోరణాలతో అలంకరించారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ హ్యాకథాన్ లో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



తిరుపతి మార్చి 29 మనం న్యూస్:ప్రపంచంలోనే తొలి స్టేడియం ఇన్నోవేషన్ లీగ్ గా పేరుగాంచిన ప్రతిష్ఠాత్మక స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ ఆర్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ముఖ్యతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం ప్రారంభమైన స్పోర్ట్స్ హ్యాకథాన్ కు నిర్వాహకుల్లో ఒకరైన సందీప్ కుమార్ మక్తాల ఆహ్వానం మేరకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు, సాంకేతికతను సమన్వయం చేసే ఈ వినూత్న వేదిక ద్వారా క్రీడారంగానికి మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. భవిష్యత్తులో క్రిడలు, టెక్నాలజీ రంగాల అభివృద్ధికి దోహదపడు తుందని, ఇందులో పాల్గొనే ప్రతి ఒక్కరు పరస్పర సహకారంతో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే వేదికపై మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్యతో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ హ్యాకథాన్ లో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు పదివేల మంది క్రీడాకారులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.


## తెలుగువారి ఆత్మ గౌరవానికి నిలువెత్తు నిదర్శనం ఎన్టీఆర్..జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పూర్ణిమ బాబు

- ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎస్ ఆర్ పురం మర్చి 29 మనం న్యూస్...తెలుగువారి ఆత్మగౌరవం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పూర్ణిమ బాబు అన్నారు.ఆదివారం పుల్లూరు పంచాయతీ పుల్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పూర్ణిమ బాబు ఆధ్వర్యంలో ఘనంగా 44 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నేటికీ 44 సంవత్సరాలు అవుతున్నాయని అన్నారు ఆయన ఆశా సాధనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గ్రామ సారధ్యంలో అభివృద్ధి బాట చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బాలాజీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం బూత్ కన్వీనర్ నరసింహులు అనురాధ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేష్, కుప్పయ్య, సుధాకర్, లోకనాథం, వెంకటేశులు , సోమశేఖర్, రాము, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామసాని నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి



వెదురుకుప్పం. మనం న్యూస్ మార్చి 29: వెదురుకుప్పం మండలం ఆళ్లమడుగు గ్రామంలో ఆదివారం కాంట్రాక్టర్ యుగంధర్ రెడ్డి మామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం రోజు మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చిత్రపత్రానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించాడు. ఉప ముఖ్యమంత్రి వెంట సత్యవేడు నియోజక వర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నూక తోటి రాజేష్ ఉన్నారు. అదేవిధంగా నాయకులు స్టేట్ ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సామిరెడ్డి చిట్టిబాబు రెడ్డి, మండల అధ్యక్షులు పద్మనాభరెడ్డి, మాజీ సింగల్ విండో లోకనాథ్ రెడ్డి, మండల వ్యవసాయ విభాగం అధ్యక్షులు ధనుంజయ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు రెడ్డి, ఎం యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకుడు దొరస్వామి, పృధ్వి రెడ్డి, సంబరం రెడ్డి, ఆళ్లమడుగు సచివాలయం కన్వీనర్ శంకర్ రెడ్డి, కీర్తిశేషులు కామసాని నారాయణరెడ్డి, కుమారులు లోకనాథ్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఏర్పేడు మండలం బండారుపల్లిలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం



ఏర్పేడు,మార్చి29,మనం న్యూస్:బండారుపల్లి గ్రామంలో ఆదివారం టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం గురవారెడ్డి మాట్లాడుతూ 1982 మార్చి 29న కోట్లాది రూపాయల ఆదాయాన్ని వదులుకొని తెలుగు ప్రజల కోసం “కూడు, గూడు, గుడ్డ” అనే నినాదాలతో టిడిపిని స్థాపించిన ఎన్టీఆర్ గొప్పతనాన్ని స్మరించారు. పేదల సంక్షేమం కోసం రూ.2 కిలో బియ్యం, పక్కా గృహాలు, ఉచిత వస్త్రాల పంపిణీ వంటి పథకాలను ప్రవేశపెట్టిన మహానుభావుడని కొనియాడారు.మహిళలకు స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్ కల్పించి, అనేక మందిని ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దిన ఘనత టిడిపిదేనని పేర్కొన్నారు. ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.
అలాగే రైతుల కోసం తెలుగు గంగ ప్రాజెక్ట్, మహిళల కోసం డ్వాక్రా సంఘాలు, దీపం పథకం వంటి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమం–అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, బూత్ కన్వీనర్లు శంకర్ రెడ్డి, మునికృష్ణ యాదవ్, విద్యా కమిటీ చైర్మన్ చెంచు రెడ్డి, ఉపాధ్యక్షులు మురళి, కృష్ణవేణి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో యువనాయకుడు నాగమల్లి దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి, మార్చి29,మనం న్యూస్:శ్రీకాళహస్తి పట్టణంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్, మాజీ పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు నాగమల్లి దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా పార్టీ కార్యాలయంలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎన్టీఆర్ ఆశయ సాధన మనకందరికీ స్ఫూర్తిదాయకం...గంధమనేని రాజశేఖర్ నాయుడు

ఎస్ ఆర్ పురం మర్చి 29 మనం న్యూస్...తెలుగుదేశం పార్టీ అంటేనే తెలుగు ప్రజలు అని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు గంధమనేని రాజశేఖర్..ఆదివారం ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఎన్టీఆర్ ఆశయ సాధన మన అందరికీ స్ఫూర్తిదాయకమని ఎన్టీఆర్ సేవలను కొనియాడారు కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల సహకార సంఘ చైర్మన్ కాముసాని నిరంజన్ రెడ్డి,మండల పార్టీ కార్యదర్శి వెంకటాచలం, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తరుగు పూర్ణిమ బాబు జిల్లా నాయకులు రాజశేఖర్ నాయుడు,వేణుగోపాల్ శెట్టి,సాఫ్ట్వేర్ బాలు,బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్,జలంధర్ నాయుడు,మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ బాబు నాయుడు, పైనేని మురళి,మాజీ ఎంపీటీసీ కేఎం రవి,చంద్రబాబు రెడ్డి సూర్ రెడ్డి గజేంద్ర, నరసింహారెడ్డి మనీ మాధవ నాయుడు బ్రాహ్మణ నాయుడు వెంకటరమణ జై రామ్ నాయుడు రామిరెడ్డి మాధవ శ్రీహరి నోమేష్ ముని వినోద్ లోకేష్ ఢిల్లీ,లోకనాథం,వంశీ,రాము తదితరులు పాల్గొన్నారు.

## సమాజమే దేవాలయం నినాదంతో టిడిపి వేడుకలు



శ్రీకాళహస్తి, మార్చి29, మనం న్యూస్:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత మన ముఖ్యమంత్రివర్యులు మన్యశ్రీ నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు, మన శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో , పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ అధ్యక్షతన శ్రీకాళహస్తి పట్టణం 19 వ వార్డు నందు జెండా ఆవిష్కరించందం జరిగింది. "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అనే మహోన్నత నినాదంతో స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం 19వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈరోజు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, దేవస్థానం పాలకమండలి సభ్యులు జి.గోపీనాథ్, కో క్లస్టర్ G.H.కృష్ణ, వార్డు అధ్యక్షుడు మధు, వెంకట్రామా నాయుడు, భాస్కర్ నాయుడు, హేమంత్ కుమార్ ,రమణయ్య నాయుడు, గోపి నాయుడు, కార్తీక్, కుమార్ నాయుడు, తెలుగు దేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి లో ఘనంగా టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



కలికిరి మార్చి 29 మనం న్యూస్ :కలికిరి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఆదివారం తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కే.ఎస్ షాబుద్దీన్, కలికిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డి వారి యోగేష్ రెడ్డి, యువనేత సిబ్యాల దినకర్ ఆధ్యర్యలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జంగమ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలతీ లు హాజరయ్యారు. తెలుగు దేశం పార్టీ జెండా ను ఆవిష్కరించి కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ పురవీధుల్లో తెలుగు వారు మద్రాసీయులుగా పిలవ బడుతూ అవహేలనలకు గురౌతున్న నేపథ్యంలో తెలుగు వారి ఆత్మ గౌరవం కొరకు 1982 మార్చి 29 న నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీ స్థాపించారని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీ స్థాపించిన 18 నెలల వ్యవధి లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ని అధికారం లోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యం లో టీడీపీ దిన దిన ప్రవర్ధమానంగా వెలుగొందుతుందని పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్రంలోనే కాకుండా దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించి ఎందరో ప్రధానులను నిర్ధేశించిన పార్టీ గా నిలచిందని తెలిపారు. మహోన్నత ఆశయాల తో పేద వారికి శాశ్వత గృహాలు, జనతా వస్త్రాలు, 2 రూపాయల కు కిలో బియ్యం వంటి సంక్షేమ పథకాలతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి బాటలు వేసిన పార్టీ టీడీపీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత మల్ రెడ్డి, సర్పంచ్ రెడ్డి రామ్, మున్వర్ అలీ,నిజాముద్దీన్ , వైజాగ్ భాష, సర్పంచ్ సైఫుల్లా, సతీష్ రెడ్డి, జనార్దన్ గౌడ్, క్లస్టర్ ఇన్చార్జ్ రమేష్, యూనిట్ ఇంచార్జ్ లేపాక్షి అస్లాం,అంజమ్మ, మోహన,దాము, ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లమేడులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం.



తొట్టంబేడు, మార్చి 29,మనం న్యూస్. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తొట్టంబేడు మండలం పిల్లమేడు గ్రామంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు.తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ ముని రాజ నాయుడు, తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ మెరిమి. వెంకటసుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ కొన్నల రమేష్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భూత్ ఇంచార్జి గునకల బాలకృష్ణ, పోలిశెట్టి చంద్ర, మెరిమి. సుబ్రహ్మణ్యం, మెరిమి. వెంకటాచలం, మెరిమి. బాలకృష్ణ, జయరామయ్య, బాలరాజు, పొదిలి సురేష్, దండి గోపాల్,,దండి బాలకృష్ణ,,ప్రసాద్, మైలారి గోవర్ధన్, భాస్కర్ నాయుడు, కనపర్తి శంకర్ నాయుడు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

- 2339 పనులకు2224 అమలు: పిడి వెంకటరత్నం.

పీలేరు, మార్చి 29మనం న్యూస్.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పీలేరు మండలంలోని 15 గ్రామపంచాయతీలలో 01-04-2024 నుండి 31-03-2025 వరకు గ్రామ స్థాయిలో నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం ఆదివారం ఉదయం ఉపాధి హామీ కార్యాలయం సి.ఎల్.ఆర్.సి భవనంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా సంబంధిత శాఖల పనుల వివరాలు ప్రజలకుతెలియజేయబడినాయి. మొత్తం 2339 పనులు చేపట్టగా, ఉపాధి హామీ పథకం కింద 2224 పనులు అమలైనట్లు వెల్లడించారు. మొత్తం వ్యయం రూ. 7,35,93,598 కాగా, అందులో కూలీలకు రూ. 4,07,59,676, సామాగ్రికి రూ. 3,28,33,922 ఖర్చు చేసినట్లు వివరించారు.ఈ సమావేశంలో డ్వామా పి.డి బి.వెంకటరత్నం మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద మామిడి తోటల పెంపకం చేపట్టిన రైతులు చనిపోయిన మొక్కలను వెంటనే పునర్నాటాలని సూచించారు. గడ్డి పెంపకం చేపట్టిన రైతులు భూమినిదున్ని పునర్నాట్లు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో అంబుడ్స్ పర్సన్ శ్రీరాములు, ఏ.పి.డి శ్రీనివాసులు, ఎం.పి.డి.ఓ శివశంకర్, ఏ.పి.ఓ అశోక్ రెడ్డి, మాజీ ఏ.పి.ఓ మహేష్, ఏ.ఈ పి.ఆర్ నాయక్, డి.ఆర్.పి లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, రైతులు, కూలీలు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ మంత్రి కొడాలి నాని



శ్రీకాళహస్తి, మార్చి 29,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరున్ని ఆదివారం వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ మంత్రి కొడాలి నాని దర్శనానికి విచ్చేసియున్నారు. ముందుగా వారిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ పాలక మండల్ సభ్యులు సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్ సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనము వేద ఆశీర్వచనంతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహణ



శ్రీకాళహస్తి, మార్చి 29,మనం న్యూస్:శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగో వారం ధర్మరాజుల గుడి సమీపంలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సంఘానికి చెందిన ప్రముఖ నాయకులు, పెద్దలు, యువ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సమావేశాన్ని ప్రార్థనలతో ప్రారంభించి, సంఘ ఐక్యత, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు. అనంతరం సంఘం ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ, సభ్యుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించడం జరిగింది.ప్రత్యేకంగా సభ్యులందరూ లేబర్ కార్డులు పొందాలని నేతలు సూచించారు. లేబర్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, ఆర్థిక సాయాలు, రుణ సదుపాయాలు సులభంగా పొందవచ్చని వివరించారు. ముఖ్యంగా పిల్లల విద్య, వైద్య అవసరాలు, గృహ అవసరాలు వంటి అనేక రంగాల్లో ఈ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేశారు.ఇకపై సంఘ సభ్యులందరూ పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు సాగాలని, యువత సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని బాధ్యతలు తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కొందరు సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, సంఘం అభివృద్ధికి అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమం చివర్లో పాల్గొన్న సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశాన్ని సౌహార్ద వాతావరణంలో ముగించారు.

## సీతారాం ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

- పసుపు మయమైన అంగళ్లు
- రెపరెపలాడిన టిడిపి జెండాలు



కురబలకోట, మార్చి 29, మనం న్యూస్ : మండల కూడలి అంగళ్లులోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఆదివారం టిడిపి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా అంగళ్లు పసుపుమయం అయింది. ఆ పార్టీ కీలక నేత శెట్టి సీతారాం ఆధ్వర్యంలో అదిరిపోయేలా పండగలా ఆవిర్భావ వేడుకలు గొప్పగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శెట్టి సీతారామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన పోరాడుతుందని, పేద ప్రజల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, ముస్కిన్ వల్లి, ఆలం వల్లి, వెంకట్రామయ్య,గుర్రాల వెంకటరమణ, గొర్రె రమణ, శెట్టి శ్రీనివాసులు, ప్రభాకర్, రమేష్ మస్తాన్, రవి, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు

- వాడ వాడల పార్టీ జెండా ను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు.
- ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పోరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్




పార్టీ స్థాపన నుండి సేవలు అందించిన కార్యకర్తలు, నాయకులను సన్మానం చేసిన అభినందించారు.తిరుపతి మార్చి 29 మనం న్యూస్: సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో 1982 మర్చి 29 న స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి నేటికీ 44 సంవత్సరాలు పూర్తి కావడంతో తిరుపతి నియోజకవర్గంలో ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళుల ర్పించి కేక్ కట్ చేశారు తెలుగుదేశం పార్టీ కి తొలి నుండి సేవలు చేసిన సీనియర్ నాయకులను, కార్యకర్తలను సన్మానించారు.తిరుపతి నియోజకవర్గంలో, 50 డివిజన్, తిమ్మి నాయుడుపాలెం సర్కిల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు నరసింహ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ...తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక, క్రమశిక్షణకు మారుపేరు, అభివృద్ధికి బాటలు వేసిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నేటికి 44 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.మార్చి 29, 1982... ఈ తేదీ తెలుగు రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది. కేవలం ఒక పార్టీ పుట్టిన రోజు మాత్రమే కాదు,పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకీ వచ్చి చరిత్ర సృష్టించడమే కాకుండా తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీ పీఠాన్ని కదిలించిన రోజు.పేద వాడి ఆకలి తీర్చిన ఎన్టీఆర్ కిలో బియ్యం2 రూపాయలు పథకం నుండి, రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చిన విజన్ వరకు...టీడీపీ ప్రయాణం అద్వితీయం అని చెప్పాలి.నాడు ఎన్టీఆర్

2 రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు, జనతా వస్త్రాలు వంటి పథకాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తే.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఐటీ హబ్ మార్చి హైటెక్ సిటీ నిర్మాణం తో పాటు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కి ప్రపంచ స్థాయి లో గుర్తింపు తెచ్చిన మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కృషి చిరస్మణీయం అని చెప్పాలి.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కోడూరు బాలసుబ్రమణ్యం, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణ యాదవ్, పార్లమెంటు ఉపాధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ రూప, రామా యాదవ్, సురేష్,12వ డివిజన్ అధ్యక్షులు నీలిమ, మూడో డివిజన్ అధ్యక్షులు నందగోపాల్, రెండో డివిజన్ అధ్యక్షులు పెంచలయ్య, డివిజన్ జనరల్ సెక్రెటరీ చిన్న రాజా, పురుషోత్తం, రామారావు, మురళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## బస్సు ఢీ కొని వ్యక్తి మృతి*

వి.కోట, మార్చి 29 మనం న్యూస్మండల పరిధిలోని నేర్నపల్లి సమీపంలో జాతీయ రహదారిపై బస్సు డి కొని వ్యక్తి మృతి చెందాడు. పలమనేరు నుండి వి.కోట మీదుగా బెంగళూరుకు వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సు నెర్నిపల్లి సమీపంలోకి వ్యక్తి, రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు .పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## బోయకొండ లోవాహన తనిఖీల్లో భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని పుంగనూరు చౌడేపల్లిలో తనిఖీలు నిర్వహించుకోవాలి



చౌడేపల్లి మార్చ్ 29 మనం న్యూస్.: వాహన తనిఖీల్లో భక్తుల మనోభావాలు దృష్టిలో పెట్టుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు ఆదివారం బోయకొండ గంగాపురంలో అమ్మవారి ఆలయానికి సమీపము నందు పుంగనూరు ఎంవిఐ సుప్రియ వాహన తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా పలువురు యాత్రికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఆదివారం అత్యధిక సంఖ్యలో యాత్రికులు కర్ణాటక తమిళనాడు ల నుంచి వస్తుంటారని అయితే వాహన అధికారులు చౌడేపల్లి పుంగనూరు వంటి ప్రాంతాలలో తనిఖీలు చేస్తే బాగుంటుందన్నారు కొండ ఎక్కే మార్గంలో భక్తులను అటకాయించి తనిఖీల పేర్లతో వారి మనోభావాలు దెబ్బతీయడం సమంజసం కాదని హితవు పలికారు కొండపైకి ఎక్కే మార్గంలోని వాహనాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉంటాయన్నారు కొండ కింద నుంచి అమ్మవారి సన్నిధానం వరకు వృద్ధులు వికలాంగులు సీనియర్ సిటిజెన్లు వంటి వారిని తరలిస్తున్నారు ఇప్పటివరకు ఎలాంటి తనిఖీలు చేయలేదని ఇకపై ప్రభుత్వ నిబంధనలు పాటిస్తారని ఆయన అధికారికి తెలియజేశారు ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలు ఎల్లో బోర్డుతో వెళ్లాలని ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ నందు ఫిర్యాదు చేశారనీ అందువల్లనే తనిఖీలు చేపట్టామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుప్రియ అన్నారు కొండపై ఇలాంటివి ఎన్నడు ఇకపై జరగని ఆయన ఈ సందర్భంగా ఆమెకు హామీ ఇచ్చారు వేలాదిగా తరలివచ్చే యాత్రికులను ఇబ్బంది పెట్టరాదని గువ్వల రమేష్ రెడ్డి అధికారులను కోరారు

## హక్కుల కోసం చైతన్యమే సమాజ మార్పుకు మార్గం

- మానవ హక్కుల పరిరక్షణకు సమాజం ముందుకు రావాలి
- నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ అవగాహన సదస్సు



మదనపల్లి/కురబలకోట, మార్చి 29, మనం న్యూస్ : మానవ హక్కులపై చైతన్యంతో ముందుకు సాగితేనే సమాజంలో త్వరితగతిన మార్పు వస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్‌పర్సన్ కే. వాణి నాయకత్వంలో మదనపల్లి లో జరిగిన హ్యూమన్ రైట్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సదస్సు ద్వారా మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనపై సమాజానికి కీలక సందేశాలు చేరాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్ర పాల్గొని మానవ హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పించడం సమాజం యొక్క బాధ్యత అని, ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం అందరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆల్ ఇండియా ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి. సర్వేందర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన పెంచడం సంస్థ ప్రధాన లక్ష్యం అని తెలిపారు.జాతీయ నాయకులు కోట్ల రాజ్ కుమార్, కోట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మానవ హక్కులపై అవగాహన ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పోలిశెట్టి రామప్ప మాట్లాడుతూ, సామాజిక న్యాయం సాధనలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ఎల్. రవీందర్ నాయుడు మాట్లాడుతూ మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని, మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బుజ్జి బాబు, జాన్, నన్నపనేని సురేష్, రవి, లహరి, కిరీటి, రూపేష్, శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి సత్కరించారు.అదేవిధంగా కే. వాణి సేవలను అతిథులు ప్రత్యేకంగా ప్రశంసించారు. మానవ హక్కులు, సామాజిక న్యాయం కోసం నిరంతరం చేస్తున్న కృషిని సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్రను అభినందించారు.

## తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన గువ్వల రమేష్ రెడ్డి.



చౌడేపల్లి మార్చి 29 మనం న్యూస్: స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కలలు కన్నా గ్రామ స్వరాజ్యం ప్రస్తుత కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సాధ్యమవుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఘనంగా నిర్వహించారు బస్టాండ్ నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత పేద బలహీన బడుగు వర్గాలలో ఆనందోత్సాహాలు నెలకొని ఉన్నాయన్నారు తెలుగువాడి వాడి వేడి తెలియజేసిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ దక్కిందన్నారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత భారత దేశంలో సంక్షేమం అంటే అందరికీ తెలిసిందన్నారు 44 ఏళ్ల తెలుగుదేశం పార్టీ సేవలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోయకొండ సుబ్బు శ్రీధర్ రాజు ముని వెంకటప్ప కుమార్ రెడ్డి ధర్మ తేజ పవన్ కుమార్ నాగరాజు రెడ్డి ఘనీ సుబ్రహ్మణ్యం రెడ్డి వెంకట్ రమణ వెంగళపల్లి రమణ ప్రభాకర్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌడేపల్లి మండలంచిన్న కొండా మరి వద్ద రోడ్డు ప్రమాదం : ఒకరికి తీవ్ర గాయాలు.



చౌడేపల్లి మార్చ్ 29 మనం న్యూస్: చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారి చిన్న కొండ మరియు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి బోయకొండ మార్గంలో చిన్న కొండా మర్రి కి సమీపాన ఓ ప్రైవేటు బస్సు స్కూటర్ను ఢీకొన్నది ఈ ప్రమాదంలో స్కూటర్ లిస్టు నాగరాజా 45 తలకు బలమైన గాయమైంది గాయపడిన అతనిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఇక్కడ నాగరాజా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు విషయం తెలుసుకున్న ఎస్ఐ చిన్న రెడ్డప్ప సహాయక చర్యలు చేపట్టారు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## ఎన్టీఆర్ - సినీ రాజకీయ రంగాలలో రారాజు..!

- మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ
- మహిళాభ్యుదయానికి ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయనీయం అంటూ వెల్లడి



చిన్నగొట్టిగల్లు మార్చి 29 మనం న్యూస్: నందమూరి తారక రామారావు సినీ రంగాన్ని రాజకీయ రంగాన్ని ఏలిన రారాజు అని తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఆదివారం భాకరాపేటలో మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ పార్టీ శ్రేణులు తో కలసి తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మహిళలకు ఉచిత విద్యను అందించడానికి ప్రత్యేకమైన యూనివర్సిటీ లను స్థాపించిన మహనీయుడని అన్నారు. రాజ్యాంగబద్ధంగా మహిళలకు 33 శాతం రాజకీయ అవకాశాలు కల్పించిన ఎన్టీఆర్, స్త్రీ జాతికే జీవనోద్ధారకుడు అని అన్నారు. మన భాకారాపేట లోనే రాష్ట్ర ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించడం చిరస్మరణీయమన్నారు. ఎన్నో, ఎన్నెన్నో విప్లవాత్మకమైన సంస్కరణలతో సంక్షేమ పథకాలు అందించిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకే చెందుతుందన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో తెలుగుదేశం పార్టీ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేద్దామని కోరారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం పార్టీ శ్రేణులుతో కలిసి కేక్ ను కట్ చేసి తమ ఆనంద సంతోషాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.